కర్నూలు | నంద్యాల
వార్త
11 మే 2025 ఆదివారం పేజీలు 4

## రైతుల అనుమతి లేకుండా చేస్తున్న సోలార్ పనులను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే లబ్బి..



**మిడుతూరు మే 10 ప్రభాతవార్త:** మండలంలోని పై పాలెం గ్రామ పరిధిలో శర వేగంగా నడుస్తున్న సోలార్ పనులను నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జగన్మోహన్ రెడ్డిలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ పనులు ప్రభుత్వ రైతుల అనుమతి లేకుండా జరుగుతున్నాయని ముఖ్యంగా ఈ ప్రాంతంలో మైనింగ్ అనుమతి లేకుండా ఎక్కడ అనుమతులు తీసుకోకుండా రాజకీయ అండదండలతో సోలార్ ప్రాజెక్టు పనులు నిర్మాణం చేపట్టడం పద్ధతి కాదన్నారు. రైతుల భూములకు నష్టం కలిగించే ఇలాంటి పనులు చేపట్టడం పద్ధతి కాదని చూస్తూ ఊరుకోమని అంతే కాకుండా పొలాలకు వెళ్లే రహదారులను తొలగించడం, రైతులు వేసుకున్న కంచెలను కూడా తొలగించడం. చివరికి పశువులు కోసం పూర్వం నుండి తాగునీరుని నిర్వచేసే కుంటాలను కూడా తొలగిస్తున్నారని వారు అన్నారు. ఇలాంటి పరిస్థితులు జరుగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమని వారి విమర్శించారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సై ఓబులేసు సంఘటన స్థలానికి చేరుకొని లబ్ది వెంకటస్వామిని, సిపిఎం నాయకులను గ్రామస్తులను చర్చించి ఈ సమస్యను తమ పై అధికారులకు తీసుకెళ్తామని సోలార్ అధికారి హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా పరిస్థితి సద్దుమణిగింది. ప్రస్తుతం సోలార్ పనులు చేపడుతున్న సందర్భంగా ఈ పరిసర ప్రాంతాలలోని పై పాలెం, నాగలూటి, కడుమూరు, మాసాపేట, కలమందలపాడు, ఉప్పలదడియ గ్రామాలకు చెందిన ప్రజలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని లబ్బి వెంకటస్వామి డిమాండ్ చేశారు, అదేవిధంగా సోలార్ కంపెనీలో యువతకు ఎలాంటి ఉద్యోగాలు ఇస్తారో వెంటనే ప్రకటించాలని లబ్బి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రుడు, టిడిపి నాయకులు నాగేశ్వరరావు, సోమన్న, నూర్ భాషా ,శ్రీరాములు, శివమూర్తి ,,గోపాలకృష్ణ ,పకీర్ సాహెబ్, , ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంస్ చైర్మన్‌కు ఘన సత్కారం

**కర్నూలు హాస్పిటల్, మే 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌రరావు యాదవ్‌ను కర్నూలు జిల్లా కో అపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్‌గా నియమించి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని మరోసారి రుజువు చేసిందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కర్నూలు నందు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వై నాగేశ్వర్‌రావు యాదవ్‌ను శాలువ వేసి సత్కరించారు. ఈకార్యక్రమాల్లో పోతురాజు రవికుమార్, దరూర్ జేమ్స్, సత్రం రామకృష్ణుడు, జే పుల్లయ్య, కాకర్ల లక్ష్మీనారాయణ,చంద్రకాంత్,ఎల్వి ప్రసాద్, రజక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వేలాడుతున్న.. యమపాశాలు..!

- పట్టించుకునే నాథుడే లేడా....?
- నివాస భవనాలపై వేలాడుతున్న విద్యుత్ తీగలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఎల్.కె.తాండ గ్రామస్తుల ఆవేదన



**సాధారణంగా ఎక్కడైనా విద్యుత్ లైన్ కిందికి సాగిపోతే (వేలాడితే) విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సరి చేస్తారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు సైతం తీసుకుంటారన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే గడివేముల మండలంలోని ఎల్.కె.తాండ (లక్ష్మయ్యకుంట తండా) గ్రామంలో ఓ ఇంటిపైన విద్యుత్ తీగలు చిన్నారులకు సైతం అందే ఎత్తులో ఉన్నాయి.**



**గడివేముల, మే10, ప్రభాతవార్త;** ఎల్.కె.తండా గ్రామానికి చెందిన కాట్రావత్ దేవులానాయక్ సన్నాఫ్ తాకృనాయక్ నివాసంపై చేతికి సునాయాసంగా అందే ఎత్తులోనే విద్యుత్ లైన్ ఉంది. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని, మిద్దె మీదికి వెళ్లాలన్నా చాలా ఇబ్బందిగా ఉందని, మిద్దెపైకి వెళ్లే సమయంలో అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ఉండాల్సి వస్తుందన్నారు. వర్షాకాల సమయంలో ఇంటి మిద్దె మీద ఉన్న గవాచీ వేయడానికి వెళ్లినప్పుడు విద్యుత్ వైర్లతో చాలా ఇబబ ందిగా ఉందని, వర్షం పడిన సమయంలో ఇంటి మొత్తంకు విద్యుత్ ప్రసరిస్తుందని, పెను ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని పలుమార్లు విద్యుత్ శాఖ సిబ్బందికి, అధికారులకు అర్జీల రూపంలో ఇచ్చినప్పటికీ పట్టించు కోవడం లేదన్నారు. జిల్లా కలెక్టర్‌కు స్పందనలో అర్జీ అందజేసినప్పటికీ తమ మిద్దెపై వేలాడుతన్న విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించలేదని బాధితుడు వాపోయారు. పెను ప్రమాదం జరగకముందే విద్యుత్ వైర్లను తమ మిద్దెపై నుంచి తొలగించి సమస్యను పరిష్కరిం చాలని బాధితుడు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధిఆరులు ఈ సమస్యపై స్పందిస్తారో లేదో చూడాలి మరి...

## విద్యుత్‌షాక్‌కు గురై.. వ్యక్తి మృతి

– ఎల్.కె.తండాలో ఘటన



**గడివేముల, మే10, ప్రభాతవార్త;** మండలంలోని ఎల్.కె.తండా (లక్ష్మయ్యకుంట తండా) గ్రామంలో శనివారంనాడు విషాధం నెలకొంది. విద్యుత్‌షాక్‌కు గురై గ్రామానికి చెందిన వెంకట్‌నాయక్ అనే వ్యక్తి మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... మృతుడు వెంకటనాయక్ తనకు ఉన్న మేకలకు మేతను కోయడానికి చెట్టు ఎక్కి మేత కోస్తుండగా చెట్టుపైనున్న విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురయ్యాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వెంకటనాయక్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారని స్థానికులు తెలిపారు. వెంకటనాయక్ మృతితో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## నూతన అగ్నిమాపక శాఖ భవన నిర్మాణానికి భూమిపూజ

**నందికొట్కూరుటౌన్, మే 10, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులో ఎట్టకేలకు నూతన అగ్నిమాపక శాఖ భవన నిర్మాణానికి తెదేపా నాయకులు భూమిపూజ చేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వేరువేరుగా ఈ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నందికొట్కూరు నియోజకవర్గ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రతి వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలకు రైతాంగం తీవ్రస్థాయిలో నష్టపోయేది. ఎట్టకేలకు పగిడ్యాల రహదారిలో ఉన్న ఇండోర్ స్టేడియం సమీపంలో అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రూ.9 కోట్ల ప్రభుత్వ నిధులకు బాధ్యులు ఎవరు..?

- అధికారులా,కాంట్రాక్టరా తేలని పంచాయతీ
- కూలిపోయిన తాగునీటి ట్యాంకు
- నివేదిక కోరిన డిప్యూటీ సిఎం పవన్
- కూలిన ట్యాంకును పరిశీలించిన చీఫ్ ఇంజనీర్
- బూడిదలో వేసిన పన్నీరైన ప్రభుత్వ నిధులు
- నాణ్యత లోపంతోనే కూలిందంటూ స్థానికుల ఆరోపణ
- అధికారులు నిజాలను నిగ్గుతేలుస్తారా
- తూతూ మంత్రంగా చర్యలు చేపడతారా



**మంత్రాలయం,మే 10, ప్రభాతవార్త:** మన ఇంటిలో ఒక్కరూపాయిని ఖర్చు చేయాలంటే ఎన్నో ఆలోచనలు చేస్తాం.ప్రతి రూపాయికూడా ఆచి తూచి ఖర్చుచేస్తాం. ఏదయినా కొనాలన్నా నాణ్యత ఉందాలేదా అంటూ పదిసార్లు ఆలోచించి కొంటాం.అలాంటిది ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోట్ల రూపాయల నిధులను అధికారులు ఎలా ఖర్చుచేయాలి.అయితే ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ నిధులంటే లెక్కేలేకుండా పోయింది. మంత్రాల యంలో రూ.కోట్ల ప్రభుత్వ నిధులను అధికారులు దుర్విని యోగం చేశారు. ఒకటి,రెండు కాదు ఏకంగా రూ.9 కోట్ల నిధులు వృధా అయ్యాయి.ఈ ప్రభుత్వ నిధులు బూడిదలో వేసిన పన్నీరయ్యాయి. ఈ ప్రభుత్వ నిధుల దుర్విని యోగానికి బాధ్యులు ఎవర ంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.వివరాల మేరకు మంత్రాలయం మండలానికి 2017లో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.9 కోట్ల నాబార్డు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.ఇందులో మూడు ఓహెచ్ఆర్ ట్యాంకులు, పైప్‌లైన్‌లు, ఎస్ఎస్ ట్యాంకుకు ఫిల్టర్‌బెడ్‌లు ఏరా ్పటుచేసి ప్రజలకు తాగునీరు అందించాల ప్రభుత్వం ఆదేశించింది. ఈ పనులను జిపిఆర్ కన్‌స్ట్రక్షన్ ్స కంపెనీ పనులు చేయడానికి ఒప్పందం చేసుకుంది.అయితే స్థానిక రాఘవేంద్రపురంలో నిర్మించిన ఓహెచ్ఆర్ ట్యాంకు రెండురోజుల క్రితం ఒక్కసారిగా కూలిపోవడంతో స్థానికులు ఒక్కసారిగా అవాక్క య్యారు. టా ్యంకు పిల్లర్లు సైతం కూలిపోవడంతో సదరు కాంట్రాక్టర్ ఎలా నిరి ్మంచాడో అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ట్యాంకు నాణ్యతాలోపంతోనే నిర్మించడంతోనే ట్యాంకు కూలిపోయిందంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ట్యాంకు కూలిపోయిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందంటూ స్థానికులు పేర్కొంటున్నారు.మంత్రాలయంలో ఓహెచ్ఆర్ ట్యాంకు కూలిపోవడంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వెంటనే స్పందించారు.ట్యాంకు ఎందుకు కూలిపోయిందంటూ వెంటనే ఉన్న తాధికారులు నివేదికలు ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు.ఇందులో భాగంగా ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ హరేరాం నాయక్ శుక్రవారం కూలిపోయిన ట్యాంకును పరిశీలిం చారు. నాణ్యత పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఆయన తెలియజేశారు.అయితే ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇందులో జరిగిన నిజాలను నిగ్గుతేలుస్తారా, ప్రభుత్వ నిధులను రికవరీ చేస్తారా లేక తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటారా వేచిచూడాల్సిందే.

## భయాందోళనలకు గురి కావద్దు : జెసి నవ్య

: సోషల్ మీడియా పుకార్లు నమ్మవద్దు..
: దేశంలోని పరిస్థితుల నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి



**కర్నూలు, మే 10, ప్రభాతవార్త:** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, హోంగార్డ్స్, పోలీస్, రెవెన్యూ, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, సివిల్ డిఫెన్స్ సిబ్బంది, హాస్పిటల్స్ తదితర విభాగాలు అన్నీ సమన్వయంతో 24/7 పని చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన వస్తువులు, రేషన్, మందులు, నూనె (ఇంధనం) తదితర నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను తరలించడానికి, ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఉంచడానికి తగిన జిల్లా ఆకస్మిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.. సోషల్ మీడియాలో అనవస రమైన పుకార్లు, ట్రోల్‌లను వ్యాపింప చేయకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు అని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అత్యవసర పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ప్రజలు ఎలా ప్రవర్తించాలి అని, ఎప్పటికప్పుడు వీడియో లు విడుదల చేస్తారని, వాటిని చూసి అవగాహన పొంది, అనుసరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా పేలుడు పదార్థాలు కనుగొన్నట్లయితే వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావా లని, అలాగే ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆగని బినామీ మస్టర్ల.. మాయాజాలం..!

- దొరికిన కాడికి దోచుకో అన్న రీతిలో దోవడీ
- పనులలో భారీగా అవినీతి
- పోటోలతో గారడీ
- చేయని పనులకు బిల్లులు
- పై అధికారుల పేరుతో వసూలు దందా
- అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్సుగా మారిన వైనం



**కరువు ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు అవుతున్న ఉపాధి హామీ కూలీల శ్రమను దోచుకుంటున్న ఉపాధి హామీ పథకం అధికారులు, దొరకిన కాడికి దోచుకో అన్న రీతిలో బినామీ మస్టర్ల మాయాజాలంతో పనులలో భారీగా అవినీతి, అంతేకాక మేము ఒక్కరమే కాదు పై అధికారులకు పంపాలని భాహాటంగా వసూళ్ళు చేస్తూ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్డాగా మారిని వైనం. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు పనులు కల్పించి పేద ప్రజల కడుపు నింపడానికి పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ పథకం కొంత మంది అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. నాయకుల పలుకుబడితో కొందరు, అధికారుల ముసుగులో కొందరు అక్రమారులుగా మారి కూలీల పనులను దొంగలించి అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలు గుప్‌మంటున్నాయి.**

**తుగ్గలి,మే 10, ప్రభాతవార్త:** జొన్నగిరి గ్రామ పంచాయితీలో 20051273 వర్క్‌లో సెల్‌ఫోన్ లో ఫోటోలు తీసి ఉపాధి పనులు చేసినట్లు అధికారులు బిల్లులు స్వాహ చేసినట్లు చర్చించుకుం టున్నారు. అలాగే కడుమకుంట్ల గ్రామ పంచాయితీలో 1191201, 1191203, 1191203, 119 1773, 1190926, 1191788 పనులతో పాటు మరిన్ని పనులు చేసినట్లు రికార్డులలో నమోదు చేసి బినామీ మస్టర్ల మాయా జాలంతో అవినీతి అక్రమాలు జరిగాయని అక్కడి కూలీలు ఆరోపిస్తున్నారు. అలాగే బొంది మాదుగుల గ్రామ పంచాయితీలో 1168700, 1197494, 1168 750, 1168651, 1168810, 1168706 వర్కులతో పాటు మరికొన్ని పనులలో పగలు ఉపాధి పనులు చేయాల్సిందిఇ పోయి రాత్రివేళలో ఉపాధి పనులు చేసినట్లు ఫోటోలు ఆన్‌లైన్లో నమోదు చేసిఇ బినామీ మస్టర్లనను వేసి సంభంధిత అధికారులకు ముదుపులు చెల్లించి రికార్డులు సృష్టించి నిధులు జేబులో వేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముక్కెళ్ళ గ్రామ పంచాయితీలో 10195990, 10195989, 10195983,20074349,20 074315,20074307, 20074305, 20074320, 20074445,200744449,5 010195996తో పాటు మరిన్ని వర్కులలో అవినీతి అక్రమాలు జరిగాయని పలువురు వాపోతు న్నారు. ఈ పనులకు బిల్లులు చేసేందుకు ఉపాధి సిబ్బందికి భారీ మొత్తంలో డబ్బు ముట్ట చెప్పినట్లుగా భారీ ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.. అలాగే పలు గ్రామ పంచాయి తీలలో బినామీ మస్టర్ల మాయా జాలం, కొలతల్లో తేడాలు, పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులు చేస్తు మోసాలు జరుగుతున్నాయని తెలిసింది. ఉపాధి అధికారులు ఒక్కొక్క మస్టర్‌కు ఒక రేటు, యం.బుక్ రికార్డులకు మరొకరేటు నిర్ణయి ంచి పైసావసూల్‌కు పాల్పడుతు న్నారని వారి కార్యాలయ సిబ్బందే బహిరంగంగా గుసగు సలాడు తున్నారు. పై అధికారు లకు ఇచ్చేందుకు కూలీల వద్దనే తప్పనిసరిగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అక్రమార్కులకు కల్పత రువుగా మారి వారి ఆదాయం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరా జిల్లుతుందని చెవులు కొరు క్కుంటున్నారు. ఇప్పటి కైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఉపాది హామీ పనులలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఎల్‌ఏ బుడ్డా

**నంద్యాల, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్రన్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌ను శనివారం శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డారాజ శేఖరరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యలు,నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించారు. వారి వెంట రామలింగారెడ్డి, తులసిరెడ్డి, తదితరులు ఉన్నారు.





## డిజెల హోరు - ప్రజల బేజారు..!

- అర్ధరాత్రి దాటినా ఆగని డిజెల మోత
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, దీర్ఘకాలికరోగులు
- పట్టించుకోని పోలీసు అధికారులు
- ఎస్పికి ఫిర్యాదులు
- డిజెకు అడ్డుకట్టువేయాలని వినతి
- అధికారులు స్పందించలేరా..!?
- డిజెకు అడ్డుకట్ట వేసేదెవరు..?

ఆలూరు మండలంలో పెళ్లిళ్ల ఫంక్షన్లలో డిజెల హోరు పెరిగిపోతుంది. పాటలు పెట్టుకుని గంటల తరబడి యువత కేరింతలు కొడుతూ డ్యాన్స్‌లు వేస్తున్నారు. దీంతో శబ్దకాలుష్యం పెరిగిపోతుంది. చదువుకునే విద్యార్థులు, పోటీపరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిజెల వల్ల ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ప్రజలు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. దీంతో అర్ధరాత్రి దాటినా డిజెల మోత ఆగడం లేదు. దీంతో ప్రజలు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. 2లో

# డిజెల హోరు-ప్రజల బేజారు

**ఆలూరు రూరల్, మే 10, ప్రభాతవార్త**

నిబంధనలు ఏమి చెబుతున్నాయి, డిజె ఏర్పాటుచేయాలంటే డిఎస్పి ద్వారా అనుమతి తీసుకోవాలి. అనుమతిపొందిన వారు 70డెసిబుల్ శబ్దం దాటకుండ చూసుకోవాలి. రాత్రి పదిగంటల నుంచి ఉదయం 6గంటలవరకు లౌడ్స్పీకర్లు, డిజెల వినియోగించడానికి అనుమతి లేదనే అంశం సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. బహిరంగ ప్రదేశాల్లో డిజెలు ఏర్పాటుచేయడానికి సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలి. ధ్వనిస్థాయిలో నిర్ణీత పరిమితులను మించకూడదు. వివిధ వాటికి( వాణిజ్య, నివాస, నిశబ్ద) వేరువేరు పరిమితులున్నాయి. సంగీతం, తదితర వాటితో పాటు ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉండకూడదు. కొన్ని ప్రత్యేక సందర్భాలు, పండుగల సమయంలో రాత్రి పూట పరిమిత సమయం వరకు అనుమతి లభించవచ్చు. ఇందుకు కూడ ప్రత్యేక అనుమతి అవసరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిజెలను వినియోగించాలంటే తప్పని సరిగా సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవడంతో పాటు నియమాలు పాటించాలి. అనుమతిలేకుండ, నిబంధనలు ఉల్లంఘిస్తేచట్ట పరమైన చర్యలు తీసుకునే అవకాశముంది.

**ఆలూరు మండలంలో నిబంధనలకు తూట్లు:**
డిజెల ఏర్పాటుకు ప్రభుత్వం అనేక నిబంధనలు విధించినప్పటికి వాటిని ఎవరు పాటించడం లేదు. పోలీసు అనుమతులులేకుండనే ఆలూరు మండలంలోని పెళ్లిళ్లు, తదితర శుభకార్యాలు, సమావేశాలకు డిజెలు పెడుతున్నారు. శబ్దతీవ్రత 70డెసిబుల్ దాటకూడదని ఉన్న అంతకు మించి పెడుతున్నారు. పోలీసులు అనుమతి పొందిన వారు రాత్రి 10గంటల వారు పెట్టాలని ఉన్నా తెల్లవారుఝామున 3లేదా 4గంటలవరకు పెడుతున్నారు. ఆలూరు మండలంలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. అధికారుల అనుమతి లేకుండ విచ్చలవిడిగా డిజెలు పెడుతున్నారు. ఇటీవల ఆలూరు పట్టణంలో వ్యాపారవేత్తలు రాత్రి 3గంటలవరకు పోలీసు అధికారుల అండతో డిజెలు ఏర్పాటుచేశారు. డిజెలతో గ్రామాల్లో గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు డిజెలకు అనుమతి ఇవ్వడం లేదు. గతవారం నుంచి ఆలూరులో రాత్రి 9గంటల నుంచి తెల్లవారుఝామున 4గంటలవరకు డిజెలు పెట్టడంతో గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు, డిఎస్‌కి ప్రిపేరయ్యే నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇబ్బంది పడుతున్న రోగులు,విద్యార్థులు:డిజెలతో విపరీతమైన శబ్దకాలుష్యం ఏర్పడి దీర్ఘకాలి కరోగులు, విద్యార్థులు,పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా గ్రూప్స్, డిఎస్సి, తదితర పోటీపరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులు డిజె వల్ల చదువుపై దృష్టిసారించలేకపోతున్నామని వాపోతున్నారు. దీర్ఘకాలిక రోగులైతే అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా గుండెజబ్బు, మెదడుకు సంబంధించిన రోగులు ఆ శబ్దాలకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బత కాల్సి వస్తుందని వాపోతున్నారు. ముఖ్యంగా కూలీలు పగలంతా పనిచేసి రాత్రి కంటినిండ నిద్రపోయి ఉదయం త్వరగా నిద్రలేచి మళ్లీ పనికిపోదాము అనుకుంటే శబ్దాల వల్ల నిద్రపట్టలేక సకాలంలో నిద్రలేచి పనులకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. మొత్తం మీద డిజెల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు.

**పట్టించుకోని అధికారులు:**
డిజెల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు, పోలీసులు, అధికారాల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. డిజెల వల్ల శబ్దకాలుష్యం ఏర్పడి చదువులకు అంతరాయం ఏర్పడటమే కాకుండ ప్రాణాలమీదకు వస్తుందని అంటున్నారు. ఘర్షణలు జరుగుతున్న ఘటనలు వెలుగులోకి వ స్తున్నాయి. అయినా స్పందన కరువైందని ప్రజలు అంటున్నారు. స్పందనలో ఈ అంశంపై జిల్లా ఎస్పి ఫిర్యాదుచేసినట్లు తెలిసింది. ఇప్పటికి మాత్రం ఆలూరులో అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. అధికశబ్దాలకు గుండెపోటు, బ్రెయిన్‌స్ట్రోక్, వినికిడి సమస్య, చెవులో శబ్దాలు రావడం, కర్ణభేరి దెబ్బతినడం, అధికరక్తపోటురావడం, నిద్రలేని మానసిక ఆందోళనలు, గుండదడ వంటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెంతున్నారు. డిజెను వెంటనే తగిన సమయంలో పెట్టుకోవాలని, లేనిచో వాటిని బ్యాన్ చేయాలని ఆలూరు ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి చర్య తీసుకుంటారో వేచిచూడాలి.

# ఘనంగా ముగిసిన ఉమామహేశ్వరస్వామి వేడుకలు



**ఉయ్యాలవాడ, మే 10, ప్రభాతవార్తః**

మండల పరిధిలో గల గోవిందపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమా మహేశ్వరస్వామి దేవాలయ వేడుకలు గత మూడు రోజుల నుండి వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందపల్లె గ్రామంలో వెలసిన ఉమా మహేశ్వరస్వామి ఎంతో ప్రతిష్ఠ కలిగిన దేవుడు, ఈ గుడికి చాల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. గుడికి వచ్చిన భక్తులు భక్తితో కోరిన కోర్కెలు వెంటనే తీరుతాయని ఆయన తెలిపారు. శనివారం గోవిందపల్లె గ్రామానికి చామల చంద్రశేఖర్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఇక్కడకు రావడం జరిగిందని ఈరోజు ఇక్కడికి వచ్చినందుకు చాల సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మన రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు ఎల్లవేళల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఉమామహేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో చామల చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉమా దేవి, తేనేటి మోహన్‌రెడ్డి, గడ్డం దస్తగిరిరెడ్డి, బోరెడ్డి నరసిరెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో వీరజవాన్ మురళినాయక్‌కు నివాళులు

– తెదేపా కార్యాలయంలో క్రొవొత్తులు వెలిగించి నివాళులు అర్పించిన తెదేపా నాయకులు..



**వెల్దుర్తి,మే10,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బొమ్మన శివశంకర్‌రెడ్డి తెదేపా కార్యాలయంలో శనివారం మండల తెదేపా అధ్యక్షుఉల టిఇ.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన వీరజవాన్ మురళినాయక్‌కు తెదేపా నాయకులు,కార్యకర్తలు నివాళులు అర్పించారు. వీరజవాన్ చిత్రపటానికి వారు పూలమాల వేసి,క్రొవొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశసరిహద్దుల్లో మనందరి కోసం ప్రాణాలు అర్పించిన వీరజవాన్ త్యాగాన్ని మరువలేమన్నారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి,రామస్వామి,తెలుగుయువత మండల అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, రవితేజగౌడ్, మంగంపల్లి శీను,నడిపిమద్దయ్య,రఘురాంరెడ్డి,రాఘవేంద్రగౌడ్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సపొందుతూ వివాహిత మృతి



**కొత్తపల్లె, మే 10, ప్రభాతవార్తః** చికిత్సపొందుతూ ఓ వివాహిత మృతిచెందిన సంఘటన శనివారంచోటుచేసుకుంది. ఎస్ఐ జయశేఖర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బండి నాయినిపాలె ంకు చెందిన రామకృష్ణ, నందికోట్కూరుమండలంలోని కొణిదేల గ్రామానికి చెందిన లక్ష్మి (24)కి 8 సంవత్సరాల క్రితం వివాహం అయింది, ఇద్దరు కుమారుల సంతానం. భార్యభర్తలు తరుచుగా గొడవపడేవారు భర్త వేధింపులు తాళలేక శు క్రవారం కలాపుచల్లె రంగును నీటిలో కలుపుకొని ఆత్మహత్యయత్నం చేశారు. గమనించిన కుటుంబీకులు ఆత్మకూరుప్రభుత్వాసు పత్రికితరలించారు. అక్కడి వైదులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శనివారం మృతిచెందింది. మృతురాలి తల్లి అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# నవధాన్యాలతో భూసారం పెంపు




**చాగలమర్రి, మే 10, ప్రభాతవార్త**

ఖరీఫ్ సాగులో వ్యవసాయరైతులు 30రకాల నవధాన్యాలను భూమిపై చల్లడం వల్ల భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయయూనిట్ ఇంచార్జి పత్తినిరంజన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని శెట్టివీడరు యూనిట్‌పరిధిలోని కదిరిపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవలసిన యాక్షన్‌ప్లాన్, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో వచ్చే ధాన్యం వల్ల మనుషులు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతు ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు బాబు, సురేష్, బాష, లక్ష్మీనరసమ్మ, రవి, రైతులు పాల్గొన్నారు.

# మాలల ఆశాజ్యోతి పివి రావు



**కొత్తపల్లె, మే 10, ప్రభాతవార్తః** మాలజాతి ముద్దుబిడ్డ, మాలల ఆశాజ్యోతి పోతుల విఘ్నేశ్వరావు అని మాల మహానాడు మండల నాయకులు గణమల మల్లయ్య అన్నారు. శనివారం మండలంలోని జి వీరాపురం గ్రామంలో మాలమహానాడు వ్యవస్థాపకులు పివి రావు 76వ జయంతిని జరుపుకున్నారు ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన మాలల నేత అన్నారు. ఎస్సీలందరు కలిసి కట్టుగా ఉండాలని ఆయన ఆశయాన్ని ప్రతిఒక్కరం పాటించాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు కళ్యాణ్, వెంకటరమణ, ఓబులేసు, లింగస్వామి, శేషన్న, ప్రవీణమ్మ, శ్యామలమ్మ, పద్మమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆశా జ్యోతి పివిరావు



**బనగానపల్లె, మే 10, ప్రభాతవార్తః** మాలల ఆశాజ్యోతి పివి రావు అని మాల మహానాడు రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ దస్తగిరి అన్నారు. శనివారం పివి రావు 73వ జయంతి సందర్భంగా బనగానపల్లె పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు వర్కింగ్‌ప్రసిడెంట్ దస్తగిరి మాట్లాడుతూ 1952 సంవత్సరం తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో జన్మించారని తెలిపారు. వృత్తి రిత్యా ఐఆర్ఎస్ జిల్లా స్థాయి అధికారి అయితే మాలల కోసం ఉద్యోగంను లెక్కచేయకుండా రాజీనామా చేసి ఎస్సీవర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో తన జీవితంను త్యాగంచేసిన మహానుభావుడని ఆయనచేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర మహిళా అద్యక్షురాలు గుర్రం లక్ష్మి, రాష్ట్రకార్యదర్శి మారం నాగరాజు, ముక్కమల్ల బెన్ని మండల నాయకుడు కె శివుడు, మాల బాలు తదితరు మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం



**బనగానపల్లె, మే 10, ప్రభాతవార్తః** పట్టణంలోని డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలితా తెలిపారు. ఈసందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాలను ప్రత్యక్షంగా సందర్శించి అప్లికేషన్ ఫారం తీసుకొని అవసరమైన జిరాక్స్ ధృవపత్రాలను జతచేసి సమర్పించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే విద్యార్థులకు అవసరమైన సహాయం కళాశాల వారు అందిస్తారని ఆమె తెలిపారు. కళాశాలల్లో అందుబాటులోఉన్న ముఖ్యమైన కోర్సు బిఏ - హిస్టరీ, బికాం (సిఏ), కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ మ్యాథ్యమెటిక్స్, జూవాలజీ, కెమిస్ట్రీ మేజర్ సబ్జెక్టులున్నాయని ఆమె తెలిపారు. ఈకోర్సులకు అవసరమైన మౌలిక వసతులు పిఎం - యుఎస్ ఎస్ఏ నిధుల ద్వారా కార్పొరేట్ కళాశాల స్థాయిలోకల్పించబడుతున్నట్లు ఆమె తెలిపారు. కళాశాలలో విశాలమైన ఆటస్థలం, జిమ్నాసిఎం, ఎన్ఎస్ఎస్ ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ ల్యాబ్స్, ఇంగ్లీషు ల్యాగ్వేజి ల్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రవేశాల సంబంధిత సమాచారం కోసం కళాశాల కార్యాలయం ఉదయం 10నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. కార్యాలయం సిబ్బంది తెలుసుకొని పూర్తి వివరాలతో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# నేడు పి.కోటకొండకు ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి రాక

**దేవనకొండ, మే10, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామంలో ఆదివారం జరిగే ఓ వివాహ కార్యక్రమానికి ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి వస్తున్నట్లు జెడ్పీటీసీ కిట్టు శనివారం తెలిపారు. మండలంలోని ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్లు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

# విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు



**బేతంచెర్ల, మే 10, ప్రభాతవార్తః** పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల యందు 1990-91 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ పూర్వ విద్యార్థి సమ్మేళనం నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు వారి విద్యార్థి దశలో జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అలాగే ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, నాగభూషణం, తదితర ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సత్కరించుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, నరసింహానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర స్టేట్ మీట్ కబడ్డీ టోర్నమెంట్‌కు క్రీడాకారుడు ఎంపిక

– క్రీడాకారుడిని అభినందించిన కర్నూలు క్రీడాకారుల అసోసియేషన్ సెక్రటరీ శుభకర్



**ఆదోనిలీగల్, మే10, ప్రభాతవార్త;** ఆంధ్ర మెన్స్ ఇన్విటేషన్ స్టేట్ మీట్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఆదోనికి చెందిన బి.కళ్యాణ్ ఎంపికైనట్లు కర్నూలు క్రీడాకారుల అసోసియేషన్ సెక్రటరీ శుభకర్ శనివారం తెలిపారు. ఫిలిప్స్ కబ్డీ టీంకు చెందిన క్రీడాకారుడు కర్నూలు జట్టు తరపున ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో విజయనగరం స్టేడియంలో క్రీడా పోటీలు జరుగుతాయని చెప్పారు. ఈ పోటీల్లో రాష్ట్రం నుంచి 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు ఎంపికైన బి.కళ్యాణ్‌ను కోచ్ అమర్ ప్రకాష్, స్నేహితులు, క్రీడాకారులు అభినందించారు.

# అసమానతలకు వ్యతిరేఖంగా ఉద్యమిద్దాం-కేవీపీఎస్



**గోనెగండ్ల,మే,10,ప్రభాతవార్త**

ఎంతకాలం వివక్షతలకు, అంటరాని తనాన్ని భరిద్దాం ఇకనైనా ఎదిరించి అసమానతలకు వ్యతిరేఖంగా ఉద్యమిద్దామని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో కేవీపీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేశంలో టెక్నాలజి పెరుగుతున్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో నేటికి అంటరానితనం,కులవిపక్షత విలయ తాడవం చేస్తున్నాయని వారన్నారు.కర్నూలు జిల్లాలో కొన్ని మండలాలలో నేటికి కులవివక్షత కొనసాగుతుందన్నారు.పలు మండలాలో జరిగిన సంఘటనలను వారు గుర్తు చేశారు.ఇప్పటికై ఆయా మండలాలలో ని అధికారులు జోక్యం చేసుకొని కులవివక్షతను పార ద్రోలాలని కోరారు.లేని పక్షంలో పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కరుణాకర్,జయరాజు, విజయమ్మ,భాస్కర్, పెద్దబాబు, మారయ్య, యేసురాజు, తిమ్మన్న,అంతోని మదనగోపాల్, వీరేష్,హనుమంతు, నాగన్న, నాగరాజు,పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం నిరంతరం

: వైకాపా ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, ఎంపిటిసి భాస్కర్

**ఆలూరు రూరల్, మే 10, ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షిపై కూటమి నేతల విమర్శలు తగవని ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భాస్కర్‌నాయుడులు అన్నారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న ఎంఎల్‌పై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. తమ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదన్నారు. అసెంబ్లీలో 11మంది ఎంఎల్‌లు అడుగుపెడితే సమస్యలపై అసెంబ్లీ దద్దరిల్లుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అరికెరవీరేష్, నాగేంద్రబాబులు పాల్గొన్నారు.

# పెద్ద కొలుములపల్లెలో ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్ట

**బేతంచెర్ల, మే 10, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని పెద్దకొలుముల పల్లె గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయం ఎదుట నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ముందుగా తెల్లవారుజాము నుండే వేదపండితులు స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హోమం తదితర కార్య క్రమాలు



నిర్వహించి వేదమంత్రోశ్చరణ మధ్య గతంలో ఉన్న చిన్నపాటి ధ్వజస్థంభ స్థానంలో నూతనంగా తయారుచేయించిన రాతి ధ్వజస్థంభాన్ని వేలాది మంది భక్తుల రామనామ స్మరణం మధ్య ప్రతిష్టించడం జరిగింది. అనంతరం పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు యువకులు, మహిళలు అయా కార్య క్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరుకర్నూలు రోడ్డుపై వందల ఏళ్ల వృక్షాల నరికి వేత

: ప్రకృతిని ముందుగానే కాపాడే అవకాశాన్ని చేజార్చుకున్నాం

**ఆత్మకూరు మే 10, ప్రభాతవార్తః** ఆత్మకూరు నుంచి కర్నూల్ వెళ్లే 340సి రహదారికి ఇరువైపులా 200 సంవత్సరాల నాటి మహా వృక్షాలు బ్రిటిష్ పాలన కాలంలో, 1875లో నాటిన జీవనధారలు ఇటీవల రోడ్ వెడల్పు పనుల పేరుతో నరికి వేయబడ్డాయి. ప్రతిసారి వృక్ష క్షయాన్ని చూసి వేదన చెందే ప్రజలు ఈసారి మిగిలిన చెట్లను సేవ్ చేయాలనుకున్నారు. కానీ స్థానిక అటవీ శాఖ కూడా ఏమీ చేయలేక, ఈ ప్రకృతి ఆస్తి కన్నీటిలో మునిగిపోయింది.జాతీయ స్థాయిలో అడవుల అభివృద్ధి కోసం భారీ నిధులు విడుదలవుతున్నా, వాటి వినియోగంపై స్పష్టత లేకుండా పోయింది. చెక్ డ్యాంలు, అడవి రోడ్లు, సాసర్ పాండ్లు వంటి మౌలిక వేదికలతో లెక్కలు చూపిస్తూనే, అసలైన ప్రకృతి సంపద అయిన వృక్షాలను కాపాడటంలో మిగిలిపోయింది.ఒక చెట్టు 200 ఏళ్ల పెరుగుదల సాధించాలంటే, దాదాపు మరో రెండువందల సంవత్సరాలు పడుతుంది. అయితే, ఈ వృక్షాలను ముందుగానే గుర్తించి, ఆధునిక సాంకేతికతతో సురక్షితంగా తరలించడమయితే సాధ్యమే. దీనికి ఉదాహరణగా, గార్గేయ పురం సమీపంలో ఉన్న ఓ మహావృక్షాన్ని లిఫ్టింగ్ పద్ధతిలో మారుస్తూ వైఎస్ఆర్ స్మృతి వనంలో విజయవంతంగా నాటి, జీవితం అందించి ప్రకృతి ప్రేమికులను ఆశ్చర్యపరిచారు.ఈ నేపథ్యంలో, అలాంటి సాంకేతికతను ఉపయోగించి మిగిలిన వృక్షాలను కూడా రక్షించే కార్యాచరణ తీసుకునుంటే, మన వనవాస పురాణాలను ముందుకు తీసుకెళ్ళే గొప్ప అవకాశం లభించేది.ప్రకృతిని రక్షించడం మన బాధ్యత. వృక్షాలను నరికి వేయకుండా, భవిష్యత్తు తరాలకు ఈ ప్రకృతి వరం అందించడమే నిజమైన అభివృద్ధి. ఇప్పుడు అయినా మేల్కొని, మిగిలిన వృక్ష సంపదను కాపాడేందుకు ప్రయత్నించాలి.

# పట్టణంలో శాంతిభద్రతలే లక్ష్యం...

: అర్బన్ సీఐ రాము ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి

: చట్టాలను ఉల్లంఘన చేస్తే కఠినమైన చర్యలు తప్పవు

**ఆత్మకూరు మే 10, ప్రభాతవార్తః**



పట్టణంలో శాంతి భద్రత లక్ష్యంగా అంటూ ఆత్మకూరు అర్బన్ సీఐ రాము అన్నారు శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో అనుమానంగా ఉన్న ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు దొంగల పట్ల ప్రమతంగా ఉండి విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయాణికులకు సూచించారు అనంతరం లాడ్జింగ్ లలో తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన లైసెన్సులు ఇన్సూరెన్స్ రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ రాము మాట్లాడుతూ.... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ ఆదేశాలతో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కింద తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు అసాంఘిక శక్తులకు కొమ్ము కాస్తే సహించేది లేదని చెప్పారు పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని తెలియజేశారు చిన్న విషయాలకు తగాదాలు పడుతూ తరచుగా వివాదాస్పదంగా ఘర్షణలు చేసుకుంటూ ఉంటే కేసులు తప్పవని హెచ్చరించారు ముఖ్యంగా వాహనదారులు చట్టాలకు విరుద్ధంగా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు ఎవరైనా పట్టణంలో అనుమాన స్పదంగా తిరుగుతే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు నేర చరిత్ర నియంత్రించే విధంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిగా ఉంచిందని సూచించారు ప్రజలకు ఉన్న సమస్యలపై పోలీసులను ఆశ్రయిస్తే ఆ సమస్యల్ని సామరస్యంగా పరిష్కారం చేస్తామని సిఐ రాము పట్టణ ప్రజలకు భరోసా కల్పించారు మీరు వెంట ఎస్ఐ పోలీస్ సిబ్బంది ప్రత్యేక పోలీస్ బృందం పాల్గొన్నారు

# పేదింటి వివాహా వేడుకలకు రూ.15వేలు నిత్యావసర సరుకుల పంపిణి

**: పట్టణంలో మానవత్వం చాటుకున్న రియల్ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం**

**: నిరుపేద కుటంబాలకు అండగా నిలవడమే నా ఆశయం**

**ఆత్మకూరు,మే10, ప్రభాతవార్త:** పేదరికంలో నలుగుతూ రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలలో ఆపద్భాందవుడుగా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి పేదరికంలో ఉన్న కుటుంబానికి మానవత్వం చాటుకుంటూ ఏ కుటుంబానికి ఏ ప్రమాదం జరిగిన ఆర్థిక సహాయం అందించడంలో ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అన్ని విదాలుగా భరోసా కల్పించిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు సామాజిక వేత్త స్వచ్ఛంద సేవకుడు ఆకుల సలాం శనివారం పట్టణంలో ఓ నిరుపేద కుటుంబ వివాహ వేడుకలకు రూ.15వేలతో నిత్యావస సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సలాం బాష మాట్లాడుతూ పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి మానవత్వ దృపదంతో ఆర్థిక సహాయం చేసిన్నప్పుడు నిజమైన సేవకుడని గుర్తు చేశారు. మనకు ఉన్న దాంట్లోనే సర్దుకొని ఎదుటి వారికి సహాయం చేయడమే నా లక్ష్యమని అన్నారు. ఏవైన అనుకొని రీతిలో ప్రమాదాలు జరిగిన పేదరికంతో వివాహ వేడుకలు చేసుకోలేక పోయిన తమ దృష్టికి ఎవరైన సమస్య తీసుకోని వచ్చిన నాకు తోచినంత ఆర్థిక సహాయం చేయడంలో ముందుటానని వివరించారు. పేదరికంతో నలుగుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా నా వంతు సహాయ సహకరాలు ఎల్లావేలాల ఉంటాయని తెలిపారు. పేదింటి కుటుంబంలో వివాహ వేడుకలకు ఆర్థిక సహాయం చేయడం గొప్ప విషయం ఏమికాదన్నారు. కేవలం మానవత్వ దృపదంతో నా దగ్గర ఉన్న వాటితో కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు పేదవారికి సహాయం చేసే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.



## ముచ్చుమర్రిలో వడదెబ్బసోకి ఉపాధికూలి అస్వస్థత

**–ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108వాహనంలో తరలింపు**

**పగిడ్యాల, మే 10,ప్రభాతవార్త**



మండుతున్న ఎండలకు ప్రజలు, మూగజీవులు సహితం విలవిలలాడిపోతున్నారు. దినదినానికి ఎండ తీవ్రత పెరిగిపోతుంది, దీంతో ఆందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్నం వేల రోడ్లు నిర్మాణుశ్యంగా మారుతున్నాయి. వైద్యనిఫుణులు ఎండతీవ్రతను దృష్టిలోవుంచుకుని మధ్యాహ్నం వేళలలో బయట తిరగరాదని, అరోగ్యాన్నిన దృష్టిలోవుంచుకుని ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇస్తున్నారు. అయినా తప్పని పిరిస్థితులలో కొందరు పనులకు వెళ్లవలసిన పరిస్థితి నెలకొందని కొందరు పెర్కొంటున్నారు. " రెక్కాడితేగాని డొక్కనిండని " నిరుపేదలు ఎండను సహితం లెక్కచేయకుండా పనులకు వెళ్తున్నారు. ఉష్ణోగ్రత పెరగడ వల్ల కూలిపనులకు వెళ్తున్న కొందరు అస్వస్థతకు గురవుతున్నారు. శనివారం నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో గ్రామీణ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన ఉపాధి పనులకు వెళ్లిన పాలమర్రి పెద్ద నాగన్న (62) వడదెబ్బసోకి తీవ్ర అస్వస్థతకు గురిఅయ్యారు. దీంతో అందోళన చెందిన ఉపాధికూలీలు సమాచారం 108 వాహనం సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటీన 108వాహనం సిబ్బంది సంఘటనా స్థలం చేరుకుని నందికొట్కూరు ప్రభుత్వ అసుపత్రికి చికిత్స నిమిత్రం తరలించారు. వైద్యులు చికిత్స చేసిన అనంతరం వడదెబ్బసోకడంతో అస్వస్థతకు గురికావడం జరిగిందనీ, అందోళన చెందవలసిన అవసరంలేదనీ వైద్యులు చెప్పడంతో పాలమర్రి పెద్ద నాగన్న కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేయాలి.



**ఆదోని మే 10 ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం సొంత స్థలం కేటాయించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని . పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరు మలేష్ డి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉదయ్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల మంది విద్యార్థులు ఆదోనికి చదువుకోడానికి వస్తున్నారు కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం లేదు. సొంత భవనం లేదు. ఇప్పటికీ కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అద్దె భవనంలో కళాశాల నడపాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది...అలాగే ఆదోని డివిజన్ లో చాలా సంవత్సరాల నుంచి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్న కూడా ఆదోనికి మాత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం లేదు.. సొంత భవన నిర్మాణం లేదు... చాలా సిగ్గుచేటు కాబట్టి తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేయాలని డి.ఎస్.ఎఫ్ పి.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అలాగే మైనారిటీ ఐటిఐ కళాశాల భవన నిర్మాణం కూడా పూర్తిచేసి వచ్చే అకాడమీ కేర్ అంత పూర్తి చేసి అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాము... లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేసేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు డివిజన్ కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రాజేష్ డిఎస్ఎఫ్ నాయకుడు హనుమేష్ రఘు వీర తదితరులు పాల్గొనడం జరిగింది

## బీజేపీ కుట్రతో ఆర్.డి.టి సెట్ రద్దు



**ఆదోని మే 10 ప్రభాతవార్త :** బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించడం వల్లనే ఆర్.డి.టి సెట్ రద్దయిందని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ ఆరోపించారు.ఆయన మాట్లాడుతూ విదేశీ సహాయ చట్టం రెన్యూవల్ ను నిరోధించి సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం అప్రజాస్వామిక మన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు, పండ్ల తోటల అభివృద్ధి,దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల విద్య వైద్య సేవలందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందిస్తూ ఆర్డీటీ సంస్థ చేయుత అందించిందని గుర్తు చేశారు.ఆ చట్టాన్ని కొనసాగించకపోవడంతో వారి ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయన్నారు.నిస్వార్థ సేవలకు బీజేపీ ప్రభుత్వా రాజకీయ అడ్డంకులు సృష్టించడం తగదన్నారు.

## మెరిసిన పేదింటి ఆణిముత్యం

**ఎమ్మిగనూర్ రూరల్ మే 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పార్లపల్లె గ్రామానికి చెందిన ఒక పేదింటి ఆణిముత్యం అంబేద్కర్ గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్షలో మెరిసింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల విద్యాలయ ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. అందులో పార్లపల్లె గ్రామానికి చెందిన బోయ విద్య అనే విద్యార్థిని 50 మార్కులు కు గాను 48మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ 3,క్యాస్ట్ ర్యాంక్ 2 సాధించింది. ఐదవ తరగతి వరకు పార్లపల్లె మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సహకారంతో గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్షలు ప్రతిభ కనబరిచింది. తెదేపా గ్రామ నాయకులు అభినందించారు.



## వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి

**ఎమ్మిగనూరు రూరల్ మే 10 ప్రభాత వార్త :** ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి అర్పించిన సిపిఐ పార్టీ నాయకులు రంగన్న, భాస్కర్ యాదవ్ , సమీవుల్లా నాయకులు నివాళులర్పించారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధ భూమిలో పాకిస్తాన్ ముష్కర్ల తుటాలకు ఎదురోడ్డి నిలబడి, పోరాటం చేసి ప్రాణాలర్పించిన మురళి నాయక్ , నీ మరణం వృధా కాదు, ఎన్ని జన్మలకైనా శత్రువు దేశాలకు తలవంచని ధీరత్వం, ప్రతి ఉషోదయాన్ని భారతీయులకు శుభోదయం అందించే తేజోమయం ,యావత్ దేశ పౌరులకు ఆదర్శం ,మీ త్యాగాన్ని భరతజాతి ఎన్నటికీ మర్చిపోదని ఇదే మా జోహార్లు అమర హై మురళి నాయక్ అమర హై ఈ కార్యక్రమంలో సిపిఐ ,ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## అమర జవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి.

**ఎమ్మిగనూరు రూరల్ మే 5 ప్రభాత వార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు,పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించడం జరిగింది. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్‌తో సరిహద్దులో విధి నిర్వహణలో ధైర్యంగా పోరాడి వీర మరణం పొందిన తెలుగు బిడ్డ, భారత సైనికుడు ఎం. మురళీ నాయక్ త్యాగానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన నివాళులు అర్పించారు.మురళీ నాయక్ త్యాగం దేశానికి గర్వకారణం,ఆయన ధైర్య సాహసం ఈ తరం యువతకు ఆదర్శం,దేశాన్ని రక్షించడంలో తన ప్రాణం అర్పించిన వీరుడు ఇవే మా జోహార్లు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్, కె.ఆర్ లక్ష్మికాంథ్ రెడ్డి,విరుపాక్షి రెడ్డి, శివారెడ్డి గౌడ్,కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి,శివ ప్రసాద్, కదిరికోట సునీల్ కుమార్, పాల శ్రీనివాస్ రెడ్డి,వెంకటాపురం బజారి,డిష్ కేశవరెడ్డి,కోటకొండ నరసింహులు,గడ్డం అంజి,గురువయ్య మాభాష,అల్తాఫ్, రాజా శరత్,సుధాకర్, సోమేష్,లతా రెడ్డి, నాగేంద్ర, వాల్మీకి జయమ్మ, బజారి, ప్రభాకర్, చంద్రశేఖర్, గౌస్, యూసఫ్, మణి మాచని రఘు,పాల్గొన్నారు.



## మైకేర్ పాలిక్లినిక్, కిమ్స్ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నందికొట్కూరు,మే 10,ప్రభాతవార్త:** పట్టణంలోని మై కేర్ పాలిక్లినిక్ మరియు కిమ్స్ హాస్పటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిబిరానికి విశేష స్పందన లభించింధి.. శనివారం స్తానిక రబ్బానీ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గుండె మరియు ఆర్థోపెడిక్ కీళ్ళ వైద్య పరీక్షలు, బీపి,షుగర్,ఈసీజి, 2డి ఎకో టెస్టులు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు. కేసు తీవ్రతను బట్టి కర్నూలుకు రావాలని తెలిపారు. దాదాపు 75 మంది చికిత్సలు చేయించుకున్నట్లు నిర్వామకులు తెలిపారు. ఈ కార క్రమంలో ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్. పి.కిరణ్‌కుమార్, కిమ్స్ వైద్య బృందం, మైకేర్ పాలిక్లినిక్ డాక్టర్.రాజశేఖర్, సిబ్బంది పి.శ్రీకాంత్,మహేంద్ర తదితరుల పాల్గొన్నారు.




## ఎం ఎన్ ఓస్‌కు అదనపు హెచ్ఆర్ఏ తొలగించడం అన్యాయం



**కర్నూలు హాస్పిటల్, మే 10, ప్రభాతవార్త:** కర్నూలు డిస్ట్రిక్ ట్రెజరీ అఫీసర్ ఎం ఎన్ ఓస్‌కు అదనపు హెచ్ఆర్ఏ తొలగించడం చాల అన్యాయమని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్ ఖండించారు. ఈసందర ్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే. రాచందన్ అదనపు హెచ్ఆర్ఏ కోసం ప్రభుత్వంతో చర్చించి 1983లో జీవో తెప్పించి అదనపు హెచ్ఆర్ఏ ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓసికి రావడం జరిగింది. కానీ ఈనెల నుండి ఎంఎన్ఓస్‌కు అదనపు హెచ్ఆర్ఏ ప్రభుత్వంతో ఎటువంటి ప్రకటన లేకుండా ఎటువంటి జీవో లేకుండా అదనపు హెచ్ఆర్ఏ తొలగించడం జరిగింది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆధోని ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంఎన్ఓస్‌కు అదనపు హెచ్ఆర్ఏ వర్తించలేదని ఆడిట్ వాళ్లు రాయడం జరిగిందని దాన్ని బేస్‌గా చేసుకొని కర్నూలు డిస్ట్రిక్ ట్రెజరీ అఫీసర్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న ఎంఎన్ఓస్ అదనపు హెచ్ఆర్ఏ రాదు అని తొలగించడం జరిగింది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే ట్రెజరీ అఫీసర్ స్పందించి అదనపు హెచ్ఆర్ఏ ఇవ్వాల్సిందిగా కోరుచున్నామన్నారు. లేనిపక్షంలో సోమవారం నుండి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తరుపున కార్యచరణ ప్రతిస్తుంది. ఈకార్యక్రమంలో శాఖ ట్రేజర్ సురేష్, సార్జెంట్ ఉరుకుందయ్య, చెన్నయ్యదాస్, వెంకటేశ్వర్లు, నవీన్, రాజేష్, రవి, మల్లిఖార్జున, లోకేశ్వర్‌రావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐదుసంవత్సరాలలోపు పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు క్రమం తప్పక ఇవ్వాలి



**కర్నూలు హాస్పిటల్, మే 10, ప్రభాతవార్త:** గర్భవతులు, ఐదు సంవత ్సరాలలోపు పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలను క్రమం తప్పక ఇవ్వాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ అన్నారు. శనివారం యూపిహెచ్‌సి వీకర్ సెక్షన్ కాలనీలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని ఆయన అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు వేసిన పిల్లలు, గర్భిణీస్త్రీల వివరాలు యుడబ్ల్యుఐఎన్ పోర్టల్, ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో మాత శిశు సేవలు బలోపేతం చేయడంలో భాగంగా కిల్కారి మేసేజ్ విధానం ప్రారంభించినట్లు తెలిపారు. ఈవాయిస్ మెసేజ్ ద్వారా ముఖ్యంగా 4 అంశాలు (మాతృ ఆరోగ్యసేవలు, శిశు ఆరోగ్యసేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు) గురించి సలహాలు, సూచనలు ఫ్రీ రికార్డెడ్ (డాక్టర్ అనిత) వాయిస్ మెసెజ్ రూపంలో వచ్చునని తెలిపారు. ఈవిధానం ద్వారా గర్భిణీస్త్రీలు మరియు ఒక సంవత ్సరంలోపు పిల్లలు గల తల్లులు మాతా శిశు సేవలను సమయానుసారంగా ఉపయోగించుకోవడానికి దోహదపడునని తద్వారా మాతా శిశు మరణాలు తగ్గునని వారు తెలిపారు. ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు కిల్కారీ మెసేజ్ విధానంపై ప్రతి గర్భిణి స్త్రీకి, తల్లులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

## మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

**కర్నూలు హాస్పిటల్, మే 10, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖలోని ఎన్‌హెచ్ఎం కింద సిహెచ్ఓలు పనిచేస్తు గత రెండు సంవత ్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్లసాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజు కావస్తున్నా అధికారుల నుంచి సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్చలకు పిలువడం లేదు. మా న్యాయమైన డిమాండ్లలో భాగంగా 6 సంవత ్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న సిహెచ్ఓస్‌ను రెగ్యులర్ చేయాలి, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులలో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలి. ప్రతినెల జీతంతో పాటు ప్రోత్సా హకాలు వేయాలి. ఈపిఎఫ్ పునరుద్దరించాలి. హెచ్ఆర్ పాలసీ నిర్దిష్టమైన జాబ్‌చార్టు ఇవ్వాలి. ఈ డిమాండ్లు సాధించేవరకు సమ్మెకొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమానికి ఏపీఎన్‌జీఓస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు బెంగలరెడ్డి, ఏపీ గర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగరి మరియు ఇతర నాయకులు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూలు డిస్ట్రిక్ ఏపీఎంసిఏ ప్రసిడెంట్ చందన, వర్కింగ్ ప్రసిడెంట్ గురుప్రసాద్, సెక్రెటరీ అండ్ వైస్ ప్రసిడెంట్ నాగరాజు, ట్రెజర్ కార్తీక్, అఖీల్ సభ్యులు పాల్గొన్నారు.



## మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**నందికొట్కూరు, మే 10,ప్రభాతవార్త:** పట్టణంలోని మద్దిగట్ల ఎస్టీ కాలనీలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్తానిక ఎక్సైజ్‌శాఖ ఎస్సైలు జఫ్రుల్లా, బి శ్రీనువాసులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ ప్రోగ్రాంలో భాగంగా వారు మాట్లాడుతు మారకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, నాటుసారాఇ వినియోగం గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శశంకర్‌నాయక్, పద్మనాభం,రమీజాబీ, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## 16,17న రాష్ట్ర స్థాయి వృషభరాజుల పోటీలు



**కోవెలకుంట్ల, మే 10,ప్రభాతవార్త**

పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోనిజూనియర్ కాలేజి మైదానములో రాష్ట్ర స్థాయి వృషభరాజుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందు కోసం జూనియర్ కాలేజి మైదానమును మంత్రి బిసి జనార్ధనరెడ్డి అదేశాల మేరకు పట్టణ ఈఓ ప్రకాశ్ నాయుడు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.అక ్కడున్న ముళ్ల పొదలను ఎగుడు దిడుగు గ్రౌండును చదును చేయించారు.అలాగే ఇతర జిల్లాల నుండి వచ్చే వృషభరాజులకు అనువుగా గ్రౌండు వద్ద ఉన్న చింత వనములో కూడా మొత్తం శుభ్రము చేయించారు.

## డిఎస్సీ అభ్యర్థులకు ఒకే పరీక్ష నిర్వహించాలి



**పత్తికొండ,మే 10,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతన్న డిఎస్సీ పరీక్షలను కంప్యూటర్ పరీక్ష కాకుండా మ్యానువల్ పరీక్షలు నిర్వహించాలని మునిస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు నిరుద్యోగులు ఎంతో కాలం ఎదరుచూసి డిఎస్సీ కోసం కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతు మ్యానువల్ పరీక్షలను పెట్టడం అందరికి ఉపయోగకరంగా ఉంటుందని, కంప్యూటర్ పరీక్ష వలన అన్ని ఇబ్బందులు ఉంటాయని ఆయన తెలిపారు. దాదాపు 30 రోజులు జరపకుండా ఒకేసారి పరీక్షలు నిర్వహించాలన్నారు, ప్రభుత్వం పునరాలోచన చేసి ఏజిల్లాకు ఆ జిల్లాకు పరీక్షలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా పి.వి.రావు 73వ జన్మదిన వేడుకలు



**ఆస్పరి,మే 10,ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.రావు 73వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్తానిక మాలమహానాడు కార్యాలయంలో పివి రావు చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా మాలమహానాడు అధ్యక్షడు గుడిసె మహానంది మాట్లాడుతు పివిరావు రాష్ట్ర వ్యాప్తంగా దళితుల చైతన్యం కోసం కృషిచేశాడని, రాజ్యాంగ విరుద్దమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమంలో అందర్ని బాగస్వాములను చేసి పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. పివి ఆశయసాధన కోసం ప్రతి దళితుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు భరత్, వీరేష్, నీలప్ప, సావిత్రమ్మ, మునెమ్మ, అన్నపూర్ణ, నాగలక్ష్మి, సుజాతమ్మ, అంజిబాబు, హారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందిస్తా

**– ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే రోగులకు మెరుగైన వైద్య సేవలు**

**– నూతన వైద్యాధికారి ఆంజనేయులు**



**శిరివెళ్ల, మే10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన శిరివెళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందిస్తానని వైద్యాధికారి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. నియామక పత్రాన్ని వైద్యాధికారి ముఖేష్‌కు అందించారు. సీహెచ్ఓ రామ్మోహన్‌రెడ్డి, వైద్యశాల సిబ్బందికి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవి కాలం కావడంతో ప్రజలు ఎక్కువగా నీటిని తీసుకోవాలన్నారు. ఎండలో తిరగరాదని, ఉదయం 10 గంటల్లోపు పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు చేరుకోవాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారిణి దివ్య ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లడంతో ఆ స్థానంలో డాక్టర్ ఆంజనేయుల నియామకం జరిగింది.

## మే31న జరిగే చలో సిద్దశ్వరం సభను విజయవంతం చేయండి

**నంద్యాల, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి**

ఎపి అంటే అమరావతి, పోలవరమే కాదని ఇది అందరి ఆంధ్రప్రదేశ్ అని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైయన్.రెడ్డి. స్పష్టం చేశారు. రాయలసీమ సాగునీటి సాధనసమితి ఆధ్వర్యంలో మే 31న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగసభ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా శిరువెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయన్.రెడ్డి మాట్లాడుతూ పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్లన్ని రాయలసీమకే ఇస్తామన్న పాలకుల హామీ ఏమైందని ప్రశ్నించారు. అమరావతి కేంద్రంగా వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం మరమ్మత్తులు నోచుకోక శిథిల విగ్రహాలుగా నిలిచిన రాయల సీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశ్వారు. విజయ వాడలో కృష్ణానది యాజమాన్యబోర్డునున ఏర్పాటుచేయాలన్న ప్రభుత్వనిర్ణయం పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నదన్నారు. కృష్ణానది జలాల నిర్వహణలో అత్యంతకీలకమైనది శ్రీశైలం ప్రాజెక్టు అని, కెఆర్ఎంబి కర్నూలులో ఏర్పాటుచేయకపోవడంపై ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటో రాయలసీమ సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్న డ్రిస్టిబ్యూటరీస్, పంటకాలువల నిర్వహణ కోసం కేవలం రూ.1500 కోట్లు కేటాయిస్తే వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పదిలక్షల ఎకరాల ఆయకట్టుకు నీరంది పదివేలకోట్లరూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందని, ప్రభుత్వానికి అనేక రూపాలుగా నివేదించామని అయినా ప్రభుత్వంలో చలనం రావడం లేదని, రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఒక ఉదాహరణ కాదా అని ప్రశ్నించారు. ఈనేపథ్యంలో మన సాగునీటి హక్కులు సాధించుకునే దిశగా, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా సిద్దేశ్వర అలుగు ప్రజాశంకుస్థాపన వార్షికోత్స వం సందర్భంగా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమితి కార్యవర్గ సభ్యులు భాస్కరరెడ్డ, మనోజ్‌కుమార్ రెడ్డి, కమతంజయరామిరెడ్డి, లక్ష్మీప్రసాద్, సుబ్బారెడ్డి, మోహన్, శ్రీనివాసరెడ్డి, యర్రగుంట్ల, పేరూరు, వెంకటాపురం, గుంప్రమానుదిన్నె, కోటపాడు, వనికెందిన్నె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారించాలని ఎం.పి.కి వినతి పత్రం



**నందికొట్కూరు,మే 10,ప్రభాతవార్త:** పట్టణ మున్సి పాల్టిలో పని చేస్తున్న దినసరి వేతన కార్మికులు చాలిచాలని వేతనాలతో పని చేస్తున్నారని వారికి కేవలం రూ.9,600లు మాత్రమే ఇస్తున్నారని చట్టం ప్రకారం వారికి రూ.21వేలు ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహ్మలు, ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో అగ్నిమాపక శాఖ నూతన భవన నిర్మాణాకి భూమి పూజ చేసేందుకు వచ్చిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన వారు కార్మీకుల సమస్యను మున్సి పల్‌శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఐఎఫ్‌టియు నాయకులు మజీద్‌మియ్యా,ఎం.గోపాల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నేలబెలుంలో వంటశాల, డైనింగ్ హాలు పనులు ముమ్మరం

**కొలమిగుండ్ల, మే 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని నేలబెలుం మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వంటశాల రేకులషెడ్డు, డైనింగ్ హాల్ పనులు చేపట్టినట్లు ఆలయ చైర్మన్ బాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. భక్తాదుల సౌకర్యార్థం వంటశాల రేకులషెడ్డ మరియు డైనింగ్ హాల్ నిర్మిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బాల వెంకటరెడ్డి తెలిపారు.



# కూల్‌ఫ్రూట్స్ తాటినుంజలు..!

**- ఆరోగ్యానికి తాటినుంజలు ఎంతో మేలు..**
**- వేసవిలో ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు తాటినుంజలు..**

**గోనెగండ్ల,మే,10, ప్రభాతవార్త.** ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవడానికి కూల్‌ఫ్రూట్స్, తాటినుంజలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని యూనాని డాక్టర్ యస్‌ఏయస్ ఖాద్రీ తెలిపారు. డాక్టర్ ఖాద్రీ మాట్లాడుతూ.. ప్రకృతిలో ఎన్నో వింతలు జరుగుతుంటాయని, దాని కారణంగా వచ్చే ప్రతి సమస్యకు విరుగుడు ఉండనే ఉంటుందని తెలిపారు. ఒక వైపు ఎర్రటి ఎండ మనుషులకు చెమటలు కక్కేలా చేస్తోందని, వడదెబ్బ ప్రతాపాన్ని చూపిస్తోందని చెప్పారు. దీని నుంచి బయటపడడానికి ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. వీటిలో మనకు వేసవిలో గుర్తుకు వచ్చేవి పుచ్చకాయలు, తాటినుంజలు, కొబ్బరినీళ్లు. ఇవి ఎండాకాలంలో ప్రజలు నీరసపడకుండా తక్షణ ఉపశమనం ఇస్తాయన్నారు. తాటినుంజలను వేసవిలో జనం తినడానికి చాలా



ఇష్టపడతారని, వేసవిలో మాత్రమే తాటి నుంజలు లభిస్తాయని తెలిపారు. వేసవిలో విరివిగా లభించే వీటి వల్ల మేలు కలుగుతుందని, దాహార్తిని తగ్గించి శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయని తెలిపారు. ఒక రకంగా చెప్పాలంటే తాటినుంజలను ఐస్ ఆపిల్ అంటారని, ఈఐస్ ఆపిల్‌లో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని తెలిపారు. ఇందులో ఐరన్, క్యాల్షియం, వంటివి పుష్కలంగా ఉంటాయన్నారు. తాజాగా ఉంటే ఈ తాటినుంజలు జ్యూసీ లిచిఫ్రూట్‌లా ఉంటుందని, దీని తాజా లేలేత కొబ్బరి బొండంలా బెస్ట్ కలిగి ఉంటుందని తెలిపారు. కాలిన గాయాలకు, మచ్చలకు, దద్దుర్లు వంటి సమస్యలను నివారించేందుకు తాటినుంజలను తీసుకొని గుజ్జులా చేసి, అందులో కొద్దిగా పాలపొడి



కలపాలని, ఆ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసుకోవాలని చెప్పారు. కాసేపు అయ్యాక కడిగేయాలని, ఇలా తరచూ చేస్తుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుందన్నారు. తాటి నుంజల వల్ల అలసట తీరుతుందని, బెస్ట్ హెల్త్ బెనిఫిట్స్ తాటినుంజలు ఉంటాయని తెలిపారు. తాటినుంజలు తినడం వల్ల పొట్ట సమస్యలను నివారించడంలో, న్యాచురల్ ట్రీట్‌మెంట్‌గా సహాయ పడుతుందన్నారు. అలసట, వేసవిలో ఇతర సీజన్‌ల కంటే ఈ సీజన్‌లో ప్రజలు ఎక్కువగా అలసటకు గురవుతుంటారని తెలిపారు. శరీరం నుంచి నీటిని కోల్పోవడం వల్ల వచ్చే నీరసం, వచ్చే అలసటను తాటినుంజలు నివారించి శక్తిని అందిస్తాయని చెప్పారు. జీర్ణ సమస్యలు నివారించడంలో ఎన్స్ట్రేల్ థేరపీగా వీటిని ఉపయోగిస్తారని వివరించారు.

# కనులపండుగగా పాండురంగ స్వామి కళ్యాణం

**కోవెలకుంట్ల, మే 10,ప్రభాతవార్త** పట్టణంలో వెలసిన పాండురంగ స్వామి కళ్యాణము శ్రీదేవి, భూదేవిలతో కనుల పండుగగాశనివారము తెల్లవారుజామున 3గంటలకు వేదిపండితులు నిర్వహించారు. ఈకళ్యాణము చూడటానికి 3గంటల నుండి మహిళలు బారులు తీరారు. ఈ నెల 7వ తేది నుండి 17వ తేది వరకు పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా శనివారము తెల్లవారుజామున 3గంటలకు స్వామివారికి శ్రీదేవి, భూదేవిలతో వివాహము జరిపించారు. ఈ మదుర ఘటము చూడటానికి అసమయాకే మహిళలు బారుతీరారు. కళ్యాణము అనంతరము స్వామి శ్రీదేవి, భూదేవిలతో సహా పట్టణ పురవీదులు గుండా విహరించారు. స్వామి పల్లకీలో పురవీదుల వెంట వెళ్లుతుండగా అడుగడుగున మహిళాలు హారతులు పట్టి దూపద్వీప నైవేద్యములు సమర్పించి పూజలు చేయుచుండా స్వామి వారి పూజలను అందుకున్నారు. దేవాలయం వద్ద నుండి



గాందీ సెంటరు మీదుగా స్వామి పల్లకీలో విహరించారు. ఈ విహార యాత్రను చూసి పట్టణ ప్రజలు పరవసించి పోయారు. శనివారము రాత్రికి స్వామి హనుమద్వాహనము మీదుగా విహరించనున్నారు. 11వ తేది అదివారము స్వామి సింహా వాహనము మీదుగా, 12వ తేది సోమవారమురాత్రి స్వామి శేషవాహనము మీద, 13వ తేది మంగళవారము గరుడ వాహనము మీద , 14వ తేదిగురువారము గజేంద్ర వాహనము మీద, 15వ తేది పూర్ణాహుతి, సాయంత్రము రథోత్సవము మీదస్వామి భక్తులకు దర్శణము ఇవ్వనున్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో దర్మకర్త గుండయ్య (చిన్నవెంకటసుబ్బారెడ్డి), వైయస్ చైర్మన్ కరిమద్దెల లక్ష్మినగేంద్ర కుమారు, ఉత్సవ కమిటి సభ్యులు బివిప్రసాదరెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, సభ్యులు ఓవిసుదర్శణ రెడ్డి, నాసారి మంజు, గుద్దేటి చెన్నకేశవరెడ్డి, బాలాజిసింగ్, వాసగిరి అమర్నాద్, కొమ్మురాజు, కొపెరను నరసింహా మూర్తి, బోయ రంగడు వందలాది మందిభక్తులు పాల్గొన్నారు.



# చెన్నకేశవస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు



**అవుకు, మే 10, ప్రభాతవార్తః** బనగానపల్లె నియోజకవర్గ అవుకు గ్రామంలో పురాత శ్రీభూలక్ష్మి చెన్నకేశవస్వామి తిరునాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాల, పెట్టుబడుల మౌళికశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, బీసీ ఇందిరమ్మల వారికి ఆలయ మర్యాదల ప్రకారం ఆలయ కమిటీ స్వాగతం పలికారు. స్వామివారి కళ్యాణ మహోత్సవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందించి స్వామివారి తీర్థప్రసాదాలను మంత్రికి అందజేసిన ఆలయ అర్చకులు ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను హత్యచేసిన భర్త



**బేతంచెర్ల, మే 10, ప్రభాతవార్తః** భార్యపై భర్త అనుమానపడి సున్నితో గొంతునులిమి హత్యచేసిన సంఘటన శనివారం తెల్లవారుజామున బేతంచెర్లలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బేతంచెర్ల పట్టణంలోని గౌరిపేటలో నివాసం ఉంటున్న జికియా బేగం (36) పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న షేక్ రసూల్ భార్యపై అనుమానంతో తరచు గొడవపడుతుండేవాడు. శుక్రవారం రాత్రి భార్య భర్తలిరువురు గొడవపడి చివరకు సున్నితో జికియా బేగంను హత్యచేశాడు. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు సిఐ వెంకటేశ్వర్‌రావు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# రేపు శ్రీ విజయదుర్గాదేవి మహా రథోత్సవం

**- అన్ని ఏర్పాట్లు పూర్తి**
**- అధిక సంఖ్యలో తరలిరానున్న భక్తులు**




**మంత్రాలయం,మే 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం, రుచ్చుమర్రి గ్రామాల మధ్య వెలసిన శ్రీ విజయదుర్గాదేవి(మారెమ్మ) మహా రథోత్సవ వేడుకలు రేపు అనగా సోమవారం వైభవంగా జరుగనుంది. రెండు గ్రామాల అమ్మవారి భక్తులు, ప్రజల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. అమ్మవారి ఆలయాన్ని వివిధరకాల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వివిధ రకాల పూజలు నిర్వహిస్తారు. ఆకుపూజ. గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మంగళ హారతి తదితర పూజలు చేస్తారు. మహా నేవేద్యము, ప్రసాద వినియోగము, ప్రభావళి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానము, తాగునీటి వసతి కల్పిస్తారు.

# పార్కు అభివృద్ధి కొరకు పాటుపడుతామని హామి ఇచ్చిన పాణ్యం ఎమ్మెల్యే

**కల్లూరు, మే 10, ప్రభాతవార్తః** నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ 19వ వార్డులోని మున్సిపల్‌పార్కును సందర్శించి పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ పార్కులో ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకువస్తే పార్కు అభివృద్ధి కోసం పాటుపడతామని మరియు కాలనీలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని కాలనీలోని ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ప్రభాకర్‌యదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రహ్మణపల్లె నాగారెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, శ్రీకాంత్, జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనలు నడపిన.. 30మందిపై కేసులు

**- బహిరంగంగా మద్యం సేవించిన 61మందిపై కేసులు నమోదు**

**నంద్యాల, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి** గడచిన 24గంటల్లో మద్యం సేవించి వాహనలు నడిపిన 30మంది, బహిరంగంగా మద్యం సేవించిన 61మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్, అనుమానితుల వేలిముద్రలను పోలీసులు, సిసిఎస్ టీం బృందాలు పరిశీలించాయి. శాంతిభద్రతల నియంత్రణ, రోడు ప్రమాదాలు, సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డుప్రమాదాల నియంత్రణ కోసం, మద్యం, ఇసుక, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమరవాణా జరుగకుండ నియంత్రించే ందుకు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిరోజు క్రమం తప్పకుండ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. 24గంటల్లో జిల్లా వ్యాప్తంగా వారివారి పోలీస్‌స్టేషన్ల పరిధిలోపోలీసు అధికారులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించడంతో పాటు అనుమానితుల వేలిముద్రలను పరిశీలించారు. నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా చట్టవిరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని



తెలియజేశారు. రోడ్డుప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ మోటార్‌వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 239మందిని గుర్తించి వారికి రూ.2,02,712 జరిమానా విధించారు. జిల్లాలో శాంతిభద్రతల నియంత్రణ, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గ్రామలు, పట్టణాల్లో పోలీసు అధికారులు గ్రామసభను ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని, వ్యక్తిగత వివరాలు ఓటిపి , బ్యాంకు వివరాలు, ఫోటోలు, ఆధార్ వివరాలు ఎవ్వరికి పంపరాదని సూచించారు. ఎవరైనా మోసపోతే 1930నెంబరుకు లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజల జీవితాలను నాశనం చేసే చట్టవ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, జూదం వాటి నియంత్రణకు నిఘా ఉంచడంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100/112 సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్‌పి విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదకరంగా మారిన ఓవర్‌హెడ్ ట్యాంక్



**తుగ్గలి,మే 10,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం వద్ద గ్రామంలోకి నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిఇంది. వాటర్‌ట్యాంక్ పైభాగం నిర్మాణం సీమెంట్ పగుళ్ళు ఏర్పడి పెచ్చులూడి పడిపోతున్నాయి. పాఠశాల పక్కనే ఉండడంతో పిల్లలకు వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఎవ్వరు అటువైపు వెళ్ళడంలేదు. నెలరోజులకు తిరిగి పాఠశాలలు ప్రారంభం కావస్తుండడంతో ఎప్పుడు ఏ సమయంలో వాటర్‌ట్యాంక్ పగుళ్ళకు ఏప్రమాదం సంభవిస్తుందోనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆంధోళన చెందుతు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని అటువైపు వెళ్ళుతున్నారు. గతంలో వాటర్‌ట్యాంక్ కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ మంచినీటి పథకం లో భాగంగా అప్పటి మాజీ సర్పంచ్ స్వర్గీయ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో 24.4.1983లో అప్ప కేంద్ర నౌకాయణ రవాణాశాఖ మాత్యులు మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయబాస్కర్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపట్టి 42 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి ప్రమాదభరితంగా తయారై ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నప్పటికి బోరు ద్వారా నీటిని నింపి గ్రామంలోని ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నప్పుడు తెలుస్తోంది. ట్యాంక్ చుట్టు ముక్కలు ముక్కలుగా కూలిపోతున్న పట్టించుకునే వారే కరువయ్యారు అంటు గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన పాలకులు అధికారులు స్పందించి విద్యార్థులకు ప్రజలకు పొంచి బాటర్‌ట్యాంక్ ప్రమాదం నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం



**బనగానపల్లె, మే 10, ప్రభాతవార్తః** నంద్యాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్ మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెడెంట్ వి రాముడు అదేశాల మేరకు నంద్యాల స్క్వాడ్ మరియు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్ధనాదేవి, ఎస్ఐ కమలాకర్ సిబ్బందితో కలిసి కొలిమిగుండ్ల మండలంలోని రాం కో సిమెంటు ఫ్యాక్టరీ వద్ద సూర్యనారాయణ అనే వ్యక్తి నుండి 500 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదుచేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ వర్ధనాదేవి శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటుసారా స్థావరాలపై దాడులను కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద తలారి సూర్యనారాయణ కలవటాల గ్రామ నివాసి వద్ద 500నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. అవుకు మండలంలోని రామాపురంకు చెందిన మెట్ట దస్తగిరమ్మ నుండి 500 నాటుసారా ప్యాకెట్లు స్వాధీనంచేసుకొని కేసు నమోదుచేసినట్లు ఆమె తెలిపారు. దీంతో మొత్తం 100లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఏఈఎస్ రాముడు నవోదయం 2.0లో భాగంగా దాడులను ఉధృతం చేసి సారా రహిత గ్రామాలుగా మార్చడం ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొనారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్న మృతితో.. తమ్ముడు ఆత్మహత్య ..!

**కర్నూలు, మే 10, ప్రభాతవార్త :** తోడబుట్టిన సోదరుడు ఆత్మహత్య చేసుకుని మరణించాడన్న మనస్థాపనతో యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగు నెలల వ్యవధిలో అన్నదమ్ములు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు నగరంలోని రామచంద్ర నగర్లో నివాసముంటున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రాకేష్ గౌడ్ హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేసేవాడు. నాలుగు నెలల క్రితం అతనికి వివాహం చేశారు. అయితే వివిధ కారణాలతో వివాహం జరిగిన 20 రోజులకే రాకేష్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఈ ఘటనతో తీవ్రమనస్థాపానికి గురైన రాకేష్ సోదరుడు వంశీ కృష్ణ గౌడ్ (30) మనస్థాపానికి గురై శనివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. 4 నెలల క్రితం అతని అన్న రాకేష్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నప్పటి నుంచి అన్న మృతిని జీర్ణించుకోలేక కొన్ని రోజులుగా మనస్థాపానికి గురై, అదోమాదిరిగా ఎవ్వరితో మాట్లాడకుండ ఉండేవాడు. ఈ నెల 7వ రాకేష్ గౌడ్ తండ్రి శ్రీనివాసులు కుటుంబ సమేతంగా బంధువుల వివాహానికి వెళ్ళాడు. అయితే తమతో కూడా వివాహానికి రమ్మని వంశీని పిలిచినప్పటికీ అతను నిరాకరించాడు. దీంతో వంశీకృష్ణను ఇంటి వద్ద ఉంచి బంధువుల పెళ్లికి వెళ్లారు. తిరిగి వచ్చేపరికి వంశీకృష్ణగౌడ్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల నుండి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అనుపత్రికి తరలించారు. తండ్రి శ్రీనివాసగౌడ్ ఇచ్చిన. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యావు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

# టిడిపి కమిటి నాయకులో ఉత్కంఠ..?

**: పట్టణంలో 6మంది అధ్యక్ష పదవికోసం ఎదురుచూపులు**
**: నేడో రేపో తేలనున్న మండల కమిటిల నాయకత్వం**

**ఆత్మకూరు,మే10,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో గత 20రోజుల నుంచి టిడిపి కమిటిలలో నాయకులను, కార్యకర్తలను బూత్ ఇంచార్జీలను క్లస్టర్ ఇంచార్జీ, వార్డు ఇంచార్జీలతో సహా చేర్పూలు మార్పూలు చేసే విదంగా ప్రణాళికలు సిద్దం చేసుకున్నారు. అయితే ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఇది వరకే కమిటిల న్యాయకత్వ జాబితా తయారైన్నట్లు సమాచారం. అయితే ఆత్మకూరు మండలంలో పట్టణ అధ్యక్ష పదవి, మండల అధ్యక్ష పదవులపై చేర్పూలు మార్పూలు ఉత్కంఠగా కొనసాగుతున్న ప్రస్తుతం నియోజకవర్గంలో సీనియర్ నాయకుల నుంచి జూనియర్ నాయకుల వరకు గ్రామ కమిటిలలో, మండల కమిటిలలో నియోజకవర్గస్థాయి కమిటిలలో ఏ క్యాడర్ వస్తుంది అనే ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఆత్మకూరు మండల అధ్యక్ష పదవి రేసులో మహనంది రాజేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఇందిరేశ్వరం యువ నాయకులు వెంకట్రావు, సిద్దపల్లె మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, కురుకుంద టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డితో పాటు మరో ఇద్దరు సీనియర్ నాయకుల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఆత్మకూరు పట్టణంలో పట్టణ అధ్యక్షులు కావాలని ఎదురుచూస్తున్న నాయకులు ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శిగా నియమితులైన టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్, వెన్న శ్రీధర్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రాంమూర్తి, మైనార్టీ నాయకులు పెట్రోల్ బంకు కలిముల్లా, నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి కలిముల్లాతో పాటు వార్డు కౌన్సిలర్లు గౌస్‌లాజంతో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష పేర్లు వినిపిస్తున్నాయి. ఇదే చర్చ పట్టణంలో కొనసాగుతుంది. ప్రస్తుత పట్టణ అధ్యక్షులు జెట్టి వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు యుగందర్‌రెడ్డి ఈ కమిటిలలో మరోసారి అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఏ నాయకుడికి వరిస్తాయో అనే విషయం నేడో రేపో తెలిపోనుంది. ఈ కమిటిలలో చేర్పూలు మార్పూలపైనే రాజకీయ ఉత్కంఠ నెలకొంది.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం..



**మిడుతూరు మే 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి చారిత్రాత్మక దేవాలయం ఆవరణలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల పురస్కరించుకొని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రోత్సవనాల మధ్య స్వామి వారి కళ్యాణం భక్తి శ్రద్ధలతో కన్నుల విందుగా భక్తులు చూసి తరించారు. దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్రావు, పురోహితులు సుబ్బయ్య. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి

**- డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్**



**కర్నూలు హాస్పిటల్, మే 10, ప్రభాతవార్తః** మన తెలుగు జవాన్ మురళి నాయక్ పాకిస్తాన్‌తో జరిగే యుద్ధంలో వీరమరణం పొందినందుకు ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని తెలియజేస్తు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళ్లు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంస్ చైర్మన్ వై నాగేశ్వర్‌రావు యాదవ్, జిల్లాస్థాయి నాయకులు పాల్గొని ఆయన త్యాగం దేశానికి గర్వకారణమని తెలియజేశారు. డిసిఎంస్ చైర మ్‌న్ నాగేశ్వర్‌రావు యాదవ్‌ను తిక్కారెడ్డి, స్టేట్ చైర్మన్ మన్నెసుబ్బారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు సన్మానించడం జరిగింది.

# భూలక్ష్మి చెన్నకేశవస్వామిని దర్శించుకున్న కాటసాని బ్రదర్స్



**అవుకు, మే 10, ప్రభాతవార్తః** అవుకు మండలం మెట్టుపల్లె గ్రామంలో వెలసిన భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి తిరుకళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరయి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మరియు పాణ్యం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇంచార్జీ మారం నర్సిరెడ్డి, గ్రామ ప్రజలు, ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# నరహరి విశ్వంకు కేంద్రంలో కీలకపదవి



**నంద్యాల, మే 10, ప్రభాతవార్త ప్రతినిధి** ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం పనిచేసిన టిడిపి యువనేత నరహరివిశ్వనాథరెడ్డికి కేంద్రంలో కీలకమైన ఫుడ్ కార్పొరేషన్‌లో మెంబరుగా నియమిస్తూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. శనివారం జారీచేసిన ఉత్తర్వుల్లో నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి సిఫారసు మేరకు ఈ కీలకమైన పదవి లభించినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. ప్రస్తుత మంత్రి ఫరూక్ వర్గీయుడుగా కొనసాగుతున్న విశ్వనాథరెడ్డి తెలుగుదేశంలో వివిధ పదవులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా పనిచేశారు. గత ఎన్నికలలో ఫరూక్, బైరెడ్డిశబరివిజయం కోసం కృషిచేశారు. ప్రస్తుత మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డిరాజశేఖరరెడ్డి వర్గీయుడిగా నంద్యాల పార్లమెంటు బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్నారు. విశ్వంకు పదవిరావడంతో బైరెడ్డిశబరికి ఆయన అనుచరులు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యురాలు శబరి, బైరెడ్డిరాజశేఖరరెడ్డి, మంత్రి ఎన్‌ఎండి. ఫరూక్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు లభించిన పదవికి న్యాయం చేస్తానని తెలియజేశారు.